UNIVERSITY OF CAMBRIDGE INTERNATIONAL EXAMINATIONS
General Certificate of Education Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2010**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*9973826728*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, highlighters, glue or correction fluid.

Answer any **three** questions, each on a different text. You must choose **one** from Section 1, **one** from Section 2 and **one other**.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
All questions in this paper carry equal marks.

**ఈ సూచనలను ముందుగా చదవండి.**

మీకిచ్చిన ప్రత్యుత్తర పత్రంలోని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించినస్థలాల్లో మీ ప్రత్యుత్తరపత్రాలన్నిటిమీద మీపేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపురంగు సిరాకలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, హైలైటర్లు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండోవిభాగంలో** ఒక ప్రశ్నను, రెండువిభాగాలనుండి మరొక ప్రశ్నను, వేర్వేరుపాఠ్యాలకు చెందినవాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు జవాబులు రాయండి.
విడిగా అందించిన ప్రత్యుత్తర పత్రంలో మీ జవాబులను **తెలుగులో** రాయండి.
పదకోశాలకు అనుమతి **లేదు**.
పాఠ్యగ్రంథాలను పరీక్షగదిలోనికి తీసుకురాకూడదు.
మీరు రాసే ప్రతి జవాబు 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ఇచ్చిన కాలవ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని జవాబులు రాయండి.

పరీక్షకాగానే ప్రత్యుత్తర పత్రాలన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ఈ ప్రశ్నాపత్రంలో ప్రశ్నలన్నిటికీ గుణములు సమానము.

This document consists of **4** printed pages.


© UCLES 2010

UNIVERSITY of CAMBRIDGE
International Examinations

**[Turn over**

www.XtremePapers.net

## విభాగం 1

**1** **ధూర్జటి,** జీవుని వేదన, శ్రీకాళహస్తీశ్వర శతకము:

మ. నిను సేవింపఁగ నాపదల్ పొడమనీ, నిత్యోత్సవం బబ్బనీ,
జనమాత్రుండననీ, మహాత్ముఁడననీ, సంసార మోహంబు పై
కొననీ, జ్ఞానము గల్గనీ, గ్రహగతుల్ కుందింపనీ, మేలు వ
చ్చిన రానీ! యవి నాకు భూషణములే శ్రీకాళహస్తీశ్వరా!

శా. ఏ వేదంబు పఠించె లూత? భుజగం బే శాస్త్రముల్ సూచెఁ దా
నే విద్యాభ్యసనం బొనర్చెఁ గరి; చెంచే మంత్ర మూహించె? బో
ధావిర్భావ నిదానముల్ చదువులయ్యా? కావు; నీ పాద సం
సేవాసక్తియె కాక జంతు తతికిన్ శ్రీకాళహస్తీశ్వరా!

**(అ)** ప్రశ్న : ఈ పాఠ్యంలో ప్రతిబింబించే శ్రీకాళహస్తీశ్వర సేవా ప్రాశస్త్యాన్ని గురించి కవి ధూర్జటి భావనలను వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : ధూర్జటి భక్తి తత్త్వాన్ని మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా వివరించండి. [25]

**2** **పెద్దన**, మనుచరిత్రము, ప్రథమాశ్వాసము :

సీ. వరణాతరంగిణీ దరవికస్వర నూత్న
కమల కాషాయ గంధము వహించి,
ప్రత్యూష పవనాంకురములు పైకొను వేళ
వామనస్తుతి పరత్వమున లేచి,
సచ్ఛాత్రుఁ డగుచు నిచ్చలు నేఁగి యయ్యేట
నఘమర్షణ స్నాన మాచరించి,
సాంధ్య కృత్యము దీర్చి సావిత్రి జపియించి
సైకత స్థలిఁ గర్మ సాక్షి కెఱఁగి,

తే.గీ. ఫల సమిత్కుశ కుసుమాది బహు పదార్థ
తతియు నుదికిన మడుఁగు దోవతులు గొంచు
బ్రహ్మచారులు వెంటరా బ్రాహ్మణుండు
వచ్చు నింటికిఁ బ్రజ తన్ను మెచ్చి చూడ.

**(అ)** ప్రశ్న : పై పాఠ్యం ఆధారంగా ''ప్రజ తన్ను మెచ్చి'' చూసే ప్రవరుడి శీలాన్ని సమీక్షించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : మీ పాఠ్యభాగం ఆధారంగా పెద్దన కవితాగుణాలను విశదీకరించండి. [25]

© UCLES 2010

WWW.XTREMEPAPERS.NET

**3** **గురజాడ అప్పారావు**, కాసులు :

మరులు ప్రేమని మది దలంచకు;
మరులు మరలును వయసు తోడనె;
మాయ మర్మము లేని నేస్తము
మగువలకు మగవారి కొక్కటె
బ్రతుకు సుకముకు రాజమార్గము.
ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును.
ఇంతియె.
కాసు వీసము నివ్వ నొల్లక
కవిత పన్నితి నని తలంపకు;
కాసులివె; నీ కంఠ సీమను
జేరి బంగరు వన్నె గాంచుత!
మగడు వేల్పన పాత మాటది;
ప్రాణ మిత్రుడ నీకు, నీ నెనరు
కలుగక యున్న పేదను; కలిగినను
నా పదవి వేల్పుల రేని కెక్కడ?

**(అ)** ప్రశ్న : గురజాడ అప్పారావుగారు ఈ కవితా ఖండికలో 'భర్త పాత్ర' చేత భార్యతో ''నీ నెనరు కలుగక యున్న పేదను; కలిగినను నా పదవి వేల్పుల రేని కెక్కడ?'' అనిపించటంలోని ఔచిత్యాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : 'కాసులు' కవితా ఖండికలో గురజాడ వారు చిత్రించిన భార్యాభర్తల ప్రేమ స్వరూపాన్ని వివరించండి. [25]



WWW.XTREMEPAPERS.NET

## విభాగం 2

4 **బాలగంగాధర తిలక్**, పలిత కేశం:

**(అ)** ప్రశ్న : 'పలిత కేశం' కథలో ప్రసాదరావు ''తెల్లబోయి, కంగారు పడి అద్దం ముందు వెర్రిగా'' నిలబడిపోవటానికి కారణం ఏమిటి? ఆ కారణం చివరికి ఏ పరిణామాలకు దారి తీసింది? [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : 'పలిత కేశం' కథలోని ఇతివృత్తాన్ని వివరించి, ఈ కథకు 'పలిత కేశం' అనే శీర్షిక ఎట్లా తగి ఉన్నదో తెలపండి. [25]

5 **కొడవటిగంటి కుటుంబరావు**, చదువు:

**(అ)** ప్రశ్న : 'చదువు' నవలలో రచయిత చిత్రించిన వీధిబడి చదువుల తీరు తెన్నులను వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : 'చదువు' నవలలో చిత్రించబడిన సుందరం పాత్రను పరిచయం చేయండి. [25]

6 **ఇందిరా పార్థసారథి**, కథ చెప్పిన నిజం:

**(అ)** ప్రశ్న : కథ చెప్పిన నిజం నాటకంలో రచయిత్రి వాసంతి పాత్రను చిత్రించిన విధానాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న : 'కథ చెప్పిన నిజం' నాటకంలోని చంద్రం పాత్రను పరిచయం చేయండి. [25]

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

University of Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.



WWW.XTREMEPAPERS.NET